# చేపముల్లు

ఆఫీసు నుంచి ఇంటి కొచ్చి... ఫ్రెష్‌అప్ అయి హాల్లో కొస్తున్న గౌతమ్ చేతికి కాఫీ అందిస్తూ భార్య అభినయ అన్నది.

"ఏమండీ ఈ విషయం విన్నారా హైద్రాబాద్‌లో మేముంటున్న ఇంటికి ఎదురుగా వున్న లెక్చరర్ నిఖిల్‌కు అతడి భార్య శృతి కోర్టుద్వారా విడాకులు ఇచ్చిందట. అమ్మ రాసిన ఉత్తరంలో ఈ విషయం తెలియ జేసిందండి."



అభినయ ముదురాకుపచ్చ వెంకటగిరి జరీ చీరకట్టి.. అదే రంగు జరీ బ్లౌజు తొడుక్కొంది. చెవులకు తొడిగిన లోలకులు ఆమె కదిలినప్పుడల్లా ఉయ్యాల లూగుతున్నాయ్. ఎప్పుడూ తాజాగా వుంటూ రోజాలా వెలిగిపోయే ఆమె మొహంలో చెప్పలేని దిగులు కనబడిందతనికి.

"ఇంతకీ ఆవిడ డైవర్స్ ఇవ్వడానికి కారణం ఏమిటి?" కాఫీసిప్ చేస్తూ అడిగాడు.

"అతడు నపుంసకుడని ఆమె కోర్టులు చెప్పిందట"

"ఎంత మోసం... అతడు నపుంసకుడిగా వుండి పెళ్ళెందుకు చేసికొన్నట్లు... మరో ఆడదాని జీవితంలో చెలగాట మెందుకాడాడు.. ఇంకేముంటుంది...డబ్బు... కట్నం.. రూపంలో వేలకొలది రూపాయలు వస్తుంటే ఎలా వదులుకోగలడు... అంతేకదూ... యామ్ ఐ కరెక్ట్?"

"మీరు తప్పుగా ఊహించారండి. అతడు కాలేజి లెక్చరర్. ఆవిడ కూడా లెక్చెరరే. వారిది ప్రేమ వివాహం. ఆమె నుండి అతడు కానీ కట్నం తీసుకోలేదు. అసలు నిజం చెప్పాలంటే వారిది ఆదర్శ వివాహమండి."

గౌతమ్ తెల్లబోయి ఆమె వైపు చూస్తూ...

"అలాగా" మెల్లగా అన్నాడు.

"అవునండి. అతడు ఏ వూరెళ్ళినా ఆమెకు ఖరీదైన చీరలు నగలు పట్టుకొచ్చేవాడు. సంవత్సరానికోసారి ఆమె బర్త్‌డేకు చాలా విలువైన వస్తువులు తెచ్చేవాడండి"

"కానున్న భర్త దగ్గర నుండి ఏ ఆడదైనా కోరేది. విలువైన వస్తువులు మాత్రమే కాదు... భర్త అందించే దాంపత్య సుఖం కోరుకొంటుంది. అది లేనప్పుడు... అతడిచ్చే వస్తువులు ఎంత విలువైన వాటికి లైఫ్ వుండదు."

అతడా మాటలు అంటున్నప్పుడు అభినయ మొహంలో రంగులు మారింది.

"అలా ఎందుకనుకోవాలండి. ఆమె వేరే మగవాడెవరితోనైనా సంబంధం పెట్టుకొని అతని నుంచి తప్పుకోవాలని కావాలనే కోర్టులో అలా అబద్ధం చెప్పి వుండొచ్చుకదా?"

"అబద్ధమా... ఆవిడ అబద్ధం చెప్పి వుండొచ్చని నీవెందుకనుకోవాలి... నిజమే చెప్పి వుండొచ్చేమే...!"

"లేదండి... ఆమె చెప్పిందే అబద్ధం."

ఎవరన్నారండి అతడు నపుంసకుడని... అతడు నపుంసకుడే అయితే... ఒకప్పుడునన్నెలా తృప్తి పరిచాడండీ..." అంటూ గబుక్కున నాలుక్కొరుక్కొంది అభినయ.

"ఆవేశంలో ఆమె నోటి నుంచి వచ్చే మాటలు వింటున్న గౌతమ్ గొంతులో చేపముల్లు ఇరుక్కొన్నట్లయి.. ఏం మాట్లాడాలో అర్థం కాకుండా భార్యవైపు బొమ్మలా నిలుచొని చూస్తున్నాడు.

— డా: వేసారపు మాధవయ్య

## జింబాబ్వే



ఈ దేశం ఆఫ్రికా ఖండంలో ఉంది. ఈ దేశం వైశాల్యం 1,50,000 చదరపు మైళ్ళు. హరారే పట్టణం రాజధానిగా గల ఈ దేశంలో 67,90,000 మంది జనాభా వున్నారు. ఈ దేశంలో రోడేషియన్ పౌండ్ కరెన్సీగా వుంది. 1965లో స్వతంత్ర్యం ప్రకటించుకుంది. తరువాత చాలా కాలం అంతర్యుద్ధం కొనసాగింది. బ్రిటన్ చాలా కాలం రోడేషియాన్ స్వతంత్ర దేశంలో గుర్తించ లేదు.

1980 ఏప్రిల్ ఈ దేశం స్వతంత్ర దేశంగా ఏర్పడింది. 1980 ఫిబ్రవరిలో ఈ దేశంలో ఎన్నికలు జరిగాయి. రాబర్ట్ ముగాబే నాయకుడిగా ఎన్నికయినారు. తరువాత ఈ దేశం పేరు జింబాబ్వేగా మార్చు చేశారు. ఈ దేశ స్వాతంత్ర్య దినోత్సవాలకు అప్పటి మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హాజరైనారు.

— ఎ.ఎస్.కె. చక్రవర్తి

## బిల్




"మానాన్న యస్.టి.డి. ఫోన్ చేస్తే బిల్లు వందలకి వందలు అవ్వుద్దిరా!"

'అబ్బా! అయితే మీ నాన్న నువ్వులాగా, తాపీగా మాట్లాడతడన్నమాట."

"అదేం కాదు"

"మరయితే,అంత బిల్లు ఎందుకవ్వుద్దిరా?"

"ఓ, అదా! మా నాన్నకి కొంచెం నత్తి వుంది లేరా!!"

యు.చిట్టిబాబు